

# తనదాకా వస్తేగానీ..

పాలకూర సీతాలత

టెలిగ్రాం మెసెంజర్ అందించిన టెలిగ్రాం చదివి ఒక్క క్షణం స్థంభించి పోయాము. మా పిన్ని చనిపోయిందన్న దుర్వార్త అది. మా పిన్ని వయసు నలభై కి దగ్గర ఇద్దరు కొడుకులు ఒక కూతురు. ఆఖరి కొడుకు వయసు తొమ్మిది ఆమె ఈ మధ్య చాలా రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతోందన్న విషయం తెల్సుగానీ ఇంత త్వరగా ఆమె పరలోక యాత్ర సాగిస్తుందని ఎవ్వరూ అనుకోలేదు. అందుకే ఆ వార్త విని అవాక్కయ్యాము. వెంటనే బయలుదేరి వెళ్ళడం అతి ముఖ్యం కావడంతో మా వారికి ఫోన్ చేశాను సాయంత్రం బండికి వెళ్ళాలనుకుంటున్నానని చెప్పాను. ఆ సాయంత్రం మా వారు నన్ను రైలెక్కిస్తూ - "ఇది ఆ చిన్న పిల్లలకి పెద్ద షాక్. అవసరం అయితే ఇంకో నాల్గు రోజులుండి, కాస్త పరిస్థితులు కుదురుకున్నాక రా! నాకూ రావాలనే ఉందిగానీ, ఆఫీసులో ఆడిట్ జరుగుతోంది, తెల్సుగదా! ఏ మాత్రం వీలున్నా ఓ వారం తర్వాత వస్తాను" అన్నారు. నేను సరే అని తల వూపడం, రైలొక్కసారి అరిచి, బయలు దేరడం ఒకే సారి జరిగిపోయాయి.

ఇంటికి చేరాకా పరిస్థితి నేనూహించినట్లు గానే ఉందని గ్రహించాను. బాబయ్య బాగా డీలా అయిపోయాడు. పిల్లల సంగతి సరేసరి. ఆఖరి కుర్రాడు మహేష్ తల్లికి బాగా మాలిమి కావడంతో ఆమె గురించి మరీ బెంగ పెట్టుకున్నాడు. "అమ్మదేవుడి దగ్గరకు వెళ్ళిపోయింది బాబూ! అక్కడకు వెళ్ళిన వాళ్ళు ఇంకరారు." అంటూ నచ్చ చెప్పాను. "అయితే, అక్కా, నన్ను అక్కడికే తీసుకెళ్ళు. అమ్మ కావాలి" అంటూ ఏడ్వసాగాడు. "అలా అనకూడదు బాబూ" అంటూ నచ్చ చెప్పాను మా పిన్ని కూతురు శారద వీడికంటె రెండు మూడేళ్ళు పెద్ద. అది ఉన్నట్టుండి సడన్‌గా కన్పించడం మానేసింది నా గుండెలు అదిరాయి. అది ఎటు పోయిందో అని తెల్సిన వాళ్ళందర్నీ నాల్గు దిక్కులకూ పంపడం జరిగింది ఓ వ్యక్తి ఆమెను పట్టుకుని 'ఆమె ఊరు బయటకు స్మశానం వైపుగా వెళ్తుంటే చూసి, బలవంతంగా తీసుకువచ్చానని' చెప్పాడు.

'అమ్మ స్మశానంలో ఉంటుందని పక్కింటావిడ చెప్పారు. అందుకే అటు వెళ్తున్నాను' అంది.

అది విన్న నాలో వ్యధ పొంగుకువచ్చింది. అటువంటి పరిస్థితుల్లో మనస్సుపడే బాధ ఇతరులకు రావాలని కోరుకోకూడనిదే అయినా, అది అనుభవిస్తేగానీ అర్థం కానిది మామూలుగా అన్నీ తెల్సినా ఏమీ తెలియని స్థితిలోకి వెళ్ళిపోతుంది మనస్సు.

పదేళ్ళ వయసు పిల్లలకు మనుషులు చనిపోతే తిరిగి రారన్న విషయం తెలియవచ్చు కానీ ఆ స్థితి స్వయంగా అనుభవించాల్సి వచ్చినపుడు అవన్నీ మర్చిపోవడం జరుగవచ్చు.


నేను నాకు చేతనైనంతవరకూ పిల్లలతో కబుర్లు చెప్తూ, వాళ్ళ దృష్టి మళ్ళిస్తూ వాళ్ళని మామూలు మనుషుల్లో పడెయ్యాలని ప్రయత్నిస్తున్నాను

ఆ వూళ్ళోనే మా పిన్నికి వరుసకు అక్కగారైన ఓ యాభై అయిదేళ్ళ ఆవిడ ఉన్నారు. ఆవిడ పేరు కాంతమ్మగారు. ఆవిడ చూడ్డానికి సూర్యకాంతం (సినిమాల్లో అత్తగారు) లాగ వుంటారు. పెద్ద గొంతుక. మనసు మంచిదే. కానీ ఆవిడ ఆ చిన్న పిల్లల్ని ఓదార్చుతున్నప్పుడు మనకు కాస్త నవ్వురాక మానదు. వాళ్ళకి అర్థం కాని వేదాంతం బోధించేవారు.

"ఒరేయ్ మహేషా! అమ్మ కోసం నువ్వలా బెంగ పెట్టుకోకూడదు. బాధని దిగమింగుకోవాలి. చనిపోయిన వాళ్ళతో మనమూ పోలేం గదా! ఈ మనిషి జీవితం ఉంది చూశావూ, మొదలు పెట్టేశాక వెళ్ళి, బోరుకొట్టి చివర చూడకుండా వచ్చేసిన

నిజమైన వార్తలకి
న్యాయమైన
వ్యాఖ్యలకి
ఆంధ్రపత్రిక
చదవండి!

ఎలాంటి
అజీర్ణమైనా
మంత్రించినట్లే
వయమవుతుంది




హ్యూలెట్స్
మిక్చర్

సినిమా లాంటిదిరా. మొదలు, తుది తెలియవు ఎక్కడ్నుంచి వచ్చామో తెలియదు. ఎక్కడికి వెళ్ళిపోతామో అసలు తెలియదు' అని ఒకసారి -

"ఒసేయ్! శారదా! అలా ఏడ్వకూడదమ్మా అందరమూ అక్కడకు చేరవల్సిన వాళమే కాకపోతే కాస్త ముందు, వెనుక అంతే ప్రతి వ్యక్తికీ తప్పదమ్మా ఇది. ఈ జీవితం మూడునాళ్ళ ముచ్చట అందుకే ఏ విధమైన అనురాగాలూ పెంచుకోకూడదు. పెంచుకున్నప్పుడు అవి బాగున్నా, త్రెంచుకోవల్సిన సమయంలో బాధ కల్గిస్తాయి. అయినా స్థూలంగా ఆలోచించుతలీ ఎవరికి ఎవరు చుట్టాలు? ప్రాణాలే సొంతం కాని ఈ జీవితం రైలు ప్రయాణం లాంటిది ఎవరి గమ్యంరాగానే వారుదిగిపోయినట్టే ఇదీనూ" అని మరోసారి -

"ఒరేయ్ మహేషా! ప్రపంచంలో ఏ వస్తువూ నీది కాదని ఆలోచించాలి అప్పుడు దానికి దూరం అ నప్పుడు కష్టం కలగదు గీతలో కృష్ణ పరమాత్ముడు ఏమన్నాడు? అన్నింటికీ కారకుడు తనే నన్నాడు మనం కేవలం నిమిత్త మాత్రులమన్నాడు. కష్టాలకి కృంగిపోవద న్నాడు సుఖాలకి పొంగిపోవద న్నాడు-" అంటూ ఒకరోజు

"ఒసేయ్! శారదా! ఇదంతా విధివిలాసం తల్లీ మన చేతులో ఏమీ లేదు ఆ భగవంతుడు ఆడించే నాటకంలో పాత్రధారులం. స్టేజిమీద పాత్ర ముగియగనే మరుగయిపోయే నటుల్లాగ, ఈ లోకంలో మనబాధ్యత తీరిపోగానే, రమ్మని పిలిచే భగవంతుని పిలుపు అందుకుని వెళ్ళిపోవాలి అంతే" అని మరొకరోజూ వచ్చి చెప్పుతూండేవారు.

# తనదాకా వస్తేగానీ

ఈ విషయాలు స్త్రీ వాళ్ళకు ఏం అర్థం అవుతాయి? భాష రానివాడికి ఆ భాషలోని గ్రామరు బోధిస్తే అర్థం అవుతుందా? "అక్కా! ఆవిడేమిటి అంటోంది?" అంటూ అడిగేవారు నన్ను వచ్చి చెప్పుండేదాప్పి.

నేను వచ్చి పదిహేను రోజులయింది. పిల్లలు కాస్త దారిలో పడ్డారు కనుక, నేను వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నాను ఆ రోజే మావారి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. ఆయన ఓ ఇరవై రోజులపాటు ఏదో విషయాలు [illegible] కరించడానికి ఆలిండియా సర్వీ టూరోకి వెళ్తున్నారట వాళ్ళ బాస్‌తో కలిసి కనుక ఇప్పుడు బయలుదేరి వెళ్ళినా అక్కడ ఒంటరిగానే ఉండాలి కనుక ఆయన మళ్ళీ తిరిగివచ్చేదాకా ఇక్కడే ఉండాలని నిర్ణయించుకుని ఆ విషయం ఆయనకు తెలియ చేశాను

ఇంకో పదిరోజులు గడిచాయి ఓ రోజు ఆ కాంతమ్మగారి తల్లి చనిపోయిందన్న మరో దుర్వార్త వినవచ్చింది కాంతమ్మగారి తల్లికి ఎనభై ఏళ్ళు దాటాయి పండు ముసలి కళ్ళు కన్పించవు ఆవిడకు కాంతమ్మగారొక్కరే సంతానం కావడంతో ఆవిడ కూతురి దగ్గరే వుంటుందిప్పుడూ. ఆ కాంతమ్మగారి తల్లి "భగవంతుడు నన్ను ఎప్పుడు తీసుకుపోతాడు బాబూ!" అని రోజుకోసారి అనుకునేదావిడ. ఇన్నాళ్ళకు ఆవిడ మొర భగవంతుడు ఆలకించాడన్న మాట

ఊర్లోనేఉండి ఆవిడ్ని చూడడానికి వెళ్ళకపోతే బాగుండదని వెళ్ళాను. కాంతమ్మగార్ని

వరుసగా... 10వ తరగతి వరకు శిక్షణ!
* * *
బాల బాలికలకు ప్రత్యేకమైన హాస్టల్స్ కలవు!!
విశ్వభారతి
విద్యానికేతన్
గుడివాడ
వ్యవస్థాపకులు. పి. శ్రీమన్నారాయణ
వరుసగా 7 సంవత్సరముల నుండి మెట్రిక్ నందు 100% ఫలితములు!
జూన్ నెల అడ్మిషన్స్
RADHIKA

చూసి ఆశ్చర్యపోయాను.

ఏడ్చి ఏడ్చి ఉంది కాబోలు కళ్ళు ఉబ్బి పోయి ఉన్నాయి. ఏడ్చి ఏడ్చి రొంప పట్టింది కాబోలు, ముక్కు అస్తమానం చీదుకుంటున్నారు అంతకన్నా గొప్ప విషయం ఆవిడ గొంతెత్తి ఏడుస్తూ, మధ్య మధ్యలో తల్లితో దుఃఖంలో మాటాడుతున్నారు—

"అమ్మా నన్నువదిలి వెళ్ళి పోయావుటే? ఇంక నేను ఎలా బ్రతుకనే?" అనీ, "అమ్మా! నన్నూ నీతోనే తీసు పోవల్సిందికదే!.." అనీ, "ఓసేవ్ అమ్మా! నీవు కాక ఈ కీలోకంలో ఎవరున్నారే? ఇప్పుడు నేనేంకావాలే?" అనీ,

"నాకింత అన్యాయం చేస్తావుటే? ఈ దంపఫ కోత, ఎలా భరించనే?" అనీ గుండెల కొట్టుకుంటూ ఏడుస్తున్నారు ఆవిడ భర్త ఓదార్పులు ఆవిడను శాంతింపచెయ్యలేక పోతున్నాయి.

ఆవిడను ఓదార్చాలన్న విషయం మరచి పోయి ఆలోచనలో పడ్డాను — పోయిన మా పిన్నికోసం బాధపడుతున్న చిన్నపిల్లలకు ఎన్నెన్ని కబుర్లు చెప్పింది! అలాంటిది ఈ రోజు ఆవిడ ఎందుకింత బాధపడుతోంది? పదేళ్ళ చిన్నపిల్లల్ని తల్లి కోసం ఏడ్వవద్దని ఆవిడ చేస్తున్న పని ఏమిటి? చనిపోయిన ఈవిడ తల్లి పండు ముసలి ముందు చని చూడవలసిన భవిష్యత్తు లేదు కానీ మా పిన్నికిఅలాకాదే!

కానీ ఇంకా బోలెడు భవిష్యత్తు, అనుభవించాల్సిన సుఖాలూ దూరం చేసుకుని, మా పిన్ని పోయింది ఈవిడ మనవల్ని ఎత్తుకుని, ఎన్నో జీవిత అనుభవాలని రుచి చూసి వుండీ, తల్లికోసం ఏడుస్తుంది పదేళ్ళ పిల్లల తల్లి కోసం ఏడ్వడంలో ఆశ్చర్యం, అనూహ్యం ఏముంది?

"తల్లంటే అపురూపమైన వస్తువు లాంటిదే. దాన్ని పోగొట్టుకుంటే ఎలాంటి వాళ్ళయినా ఏడ్వడంలో తప్పులేదు. ఈ కాంతమ్మగారిది కూడా తప్పులేదు కానీ ఏదురు వాళ్ళను ఆ పని చెయ్యవద్దనడం తప్పు అంత మాత్రాన ఏడుస్తున్నవాళ్ళని ఓదార్చవద్దని కాదు నా ఉద్దేశ్యం. ఆ ఓదార్పులో కూడా అర్థం ఉండాలి"


చివరకు నోరు పెగల్చుకుని అన్నాను—

"ఏమిటి కాంతమ్మగారు, ఇంత వయసుండి మీరు కూడా? ఒకళ్ళకు చెప్పవలసిన వాళ్ళు ... ..."

ఆవిడ నా వైపు చూశారు.

"ఈ జీవితం మొదలుపెట్టేశాక వెళ్ళి, బోరుకొట్టి చివర చూడకుండా వచ్చేసిన సినిమా లాంటిది రైలు ప్రయాణం లాంటిది గీతలో కృష్ణ పరమాత్ముడు ఏమన్నాడో మీకు తెలియదా? నేజీమీద పాత్ర ముగియగానే మరుగయి పోయేనటుల్లాంటివాళ్ళంకదా!" అని ఓదార్చి వచ్చేశాను. ఆవిడ నాకేసి గుర్రుగా చూడటం గమనించక పోలేదు.

ఇది జరిగి చాలా ఏళ్ళయినా, ఎవరైనా మరణించిన వార్త వింటే కాంతమ్మగారు గుర్తు వస్తారు నాకు.





**డా. పి. వి. కె. రావ్, B A సెక్సు స్పెషలిస్ట్**



వైద్య విద్వాన్ — వైద్యాచార్య హస్త ప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్ర స్ఖలనము, శుక్లనష్టము సుఖరోగములకు, మా వద్ద సెక్సు వ్యాధులకు శాస్త్రీయ చికిత్స పోస్టు ద్వారాకూడాచికిత్సగలదు.

**రావూస్ క్లినిక్,**

బి.బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700.

**నెలకు రు 1000 సంపాదించండి**

టైలరింగు & కట్టింగు గైడు రు.7, ఫోటోగ్రఫీ రు. 6, రేడియో గైడు రు 10, ఎలక్ట్రిక్ గైడు రు. 10, వివాహపు జీవితము 100 బొమ్మలతో సహా రు 7, మెడికల్ సెక్సు గైడు 88 బొమ్మలతో సహా రు. 10, డ్రాయింగ్ & పెయింటింగు రు. 8, ట్రాన్సిస్టర్ రేడియోగైడు రు 10, 300 కుటీర పరిశ్రమ గైడు రు. 15, 350 ఎంబ్రాయిడరీ డిజైన్లు రు. 8, పోస్టేజి రు. 1—50 ప్రతి ఒక్కటి.

**ILFA BOOK DEPOT**
Aligarh-25.

**WHEN NATURE FAILS**

New మరింత ఎత్తు, పొడుగు కాగలరు
Super (2 నుండి 8 అం. వరకు పూచీ)
Height (For Super Heightness)
మీరూ పొడుగు పెరగదలచుకుంటే ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితి లేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు HYTEX is a great name and meant for popular people. 1 Phail (20 TABS.) Rs 7 50 advance By M O 3 Phails (60Tabs) Rs 15/ money order by advance.
M/S VICTORIA COMMERCIAL COY.
Beat No 1 Ambala Cantt-133001 (N I.)
Corresponding English (AMW/6/79)

**సైకో — సెక్సో — థెరాపి**

సంతానమునకు, గర్భనిరోధమునకు, సుఖవ్యాధులు, బహిష్టు వ్యాధుల నివారణకు వక్షోజ సౌందర్యంకొరకు, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం, అంగం చిన్నదైనచో, నరముల బలహీనత పోగొట్టి వీర్య వృద్ధికి, వృద్ధాప్యములో యవ్వనకి పొందుటకు, ధాతు పుష్టికి, ఇంకా అనేక అంతరంగిక సమస్యల పరిష్కారమునకు సంప్రదించండి

డా॥ వై. వి యస్. మోహనరావు,
10-19-28 సూర్య గుడి బిల్డింగ్, బ్రాహ్మణవీధి
విజయవాడ 520001